క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం



జగదీశ్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

సూర్యాపేట రూరల్‌ : ఈ నెల 26 నుంచి 28 వరకు మండల పరిధిలోని లక్ష్మీతండాలో జరిగే శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ కోటమైసమ్మ విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలకు హాజరుకావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌ లునావత్‌ వెంకన్ననాయక్‌ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వానం అందజేశారు. ఆయన వెంట లునావత్‌ విష్ణునాయక్‌, రాంకుమార్‌, మహేష్‌, గణేష్‌, శ్రీకాంత్‌, రవీందర్‌, జాటోతు బాబ్జి, బన్ని పాల్గొన్నారు.

28న స్పాట్‌ అడ్మిషన్లు

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలోని పాత ఫైర్‌ స్టేషన్‌ పక్కన ఉన్న చివ్వెంల మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్‌ ప్రథమ సంవత్సరానికి ఈ నెల 28న స్పాట్‌ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్‌ విద్యాసాగర్‌ శనివారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌ ప్రథమ సంవత్సరంలోని ఎంపీసీ, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు స్పాట్‌ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌ కార్డు, పాస్‌ ఫొటోలు తీసుకురావాలని సూచించారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్‌ : నెమ్మికల్‌ మాజీ సర్పంచ్‌ బొల్లెపాక బుచ్చయ్య అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో జిల్లా కేంద్రంలోని వీవీఎస్‌ క్లేవ్‌ టౌన్‌ షిప్‌లో అతడి మృతదేహానికి శనివారం ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అండర్‌పాస్‌ నిర్మించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి : తొండ గ్రామంలో తొర్రూరు–మోత్కూరు ప్రధాన రహదారిపై అండర్‌పాస్‌ నిర్మించాలని గ్రామస్తులు శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎం.మహేష్‌, ప్రవీణ్‌కుమార్‌, లక్ష్మయ్య, గణేష్‌, కృష్ణయ్య, భిక్షపతి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

మద్దిరాల : మద్దిరాల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన వీరన్నను కాంగ్రెస్‌ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల జగన్‌రెడ్డి, కిసాన్‌సెల్‌ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు శనివారం వేరు వేరుగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, అంగోత్‌ భిక్షం, సురేందర్‌రెడ్డి, తీకుల సుధాకర్‌రెడ్డి, బోనగిరి నర్సయ్య, మధు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌

తుంగతుర్తి : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ పథకం వరంలాంటిదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలోనే తుంగతుర్తి నియోజకవర్గానికి అత్యధికంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకుగాను త్వరలోనే నియోజకవర్గంలోని మహిళలతో సీఎం రేవంత్‌ రెడ్డి భారీ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్‌ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ కంతమయ్య, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్‌, పెద్దబోయిన అజయ్‌కుమార్‌, భూక్య మధునాయక్‌, పూసపల్లి భిక్షం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ శాగంటి అనసూయరాములు, తహసీల్దార్‌ జాన్‌ మహ్మద్‌, ఎంపీడీఓ లాజర్‌, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్‌, పాలకుర్తి రాజయ్య, జనార్దన్‌, ఎం.డి.హఫీజ్‌, వీరేష్‌, జమ్మిలాల్‌, సుధాకర్‌, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్‌

మద్దిరాల : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్‌ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ అమీన్‌ సింగ్‌, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్‌, మండల వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ మార్త కృష్ణమూర్తి, పచ్చిపాల సుమతీ వెంకన్న, పాక అమృతమల్లు, కోడి శ్రీశైలం, మాన్‌సింగ్‌, మద్దెల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



మద్దిరాల తహసీల్దార్‌ కార్యాలయంలో..

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సూర్యాపేట : వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూర్యాపేట మున్సిపల్‌ కమిషనర్‌ బి.శ్రీనివాస్‌ అన్నారు. శనివారం సూర్యాపేట 21వ వార్డులో డెంగీ పాజిటివ్‌ వచ్చిన వ్యక్తి ఇంటిని సందర్శించి వారికి తగిన జాగ్రత్తలు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దోమల ద్వారా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, బోధకాలు, మెదడు వ్యాపు వ్యాధులు వస్తాయని అన్నారు. ఇళ్ల పరిసరాలలో పాత టైర్లు, వాడిన కొబ్బరి బొండాలు, ఉపయోగించని గాబులు, తొట్లు, ఎయిర్‌ కూలర్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నీరు నిలువ ఉంటే వాటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం దోమల నివారణకు డ్రైయినేజీలలో చేస్తున్న దోమల మందు పిచికారీని పరిశీలించారు. ఆయన వెంట మలేరియా సబ్‌ యూనిట్‌ ఆఫీసర్‌ శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ సురేష్‌, ఇతర వైద్యసిబ్బంది, మున్సిపల్‌ సిబ్బంది, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



వార్డు ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్‌

26నుంచి వ్యవసాయ కార్మిక శిక్షణ తరగతులు

భానుపురి : ఈనెల 26 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్‌ ప్రభుత్వం నేటికీ అమలు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లమేకల అంజయ్య, ఈదయ్య బాబు, పారిజాత, తీగల లింగయ్య, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బస్‌ డిపో నిర్మించాలని మంత్రులకు వినతి



హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న డిపో సాధన సమితి సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్‌ డిపోను ఏర్పాటు చేయాలని తిరుమలగిరి బస్‌ డిపో సాధన సమితి సభ్యులు ఆదివారం హైదరాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్‌డిపో సాధన కమిటీ కన్వీనర్‌ కడెం లింగయ్య, 2వవార్డు కౌన్సిలర్‌ సీహెచ్‌.హన్మంతు యాదవ్‌, అనంతుల శ్రీనివాస్‌, కట్కూరి ఉపేందర్‌, వేల్పుల లింగయ్య, రమేష్‌, యాకూబ్‌పాషా, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఓటర్ల సవరణను సక్రమంగా నిర్వహించాలి



చివ్వెంల : మాట్లాడుతున్న ఆర్డీఓ



అర్వపల్లి : సమావేశంలో పాల్గొన్న బీఎల్‌ఓలు

అర్వపల్లి : ఓటరు జాబితా సవరణను బీఎల్‌ఓలు ఎలాంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్‌ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. శనివారం తహసీల్దార్‌ కార్యాలయంలో బీఎల్‌ఓలకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. 1–1–2025 నాటికి 18ఏళ్లు నిండే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. అలాగే మార్పులు, చేర్పులు కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్‌ ట్రైనర్‌ యోగాచార్య డాక్టర్‌ పగిళ్ల సైదులు, సీనియర్‌ అసిస్టెంట్‌ రామరాజు జలేందర్‌రావు, సీఓ ఖమ్మంపాటి సైదులు, జూనియర్‌ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చివ్వెంల : గ్రామాల్లో ఇంటింటి ఓటర్‌ సర్వేను బీఎల్‌ఓలు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఓటర్‌ పేరు, ఇంటి అడ్రస్‌, ఇతర సవరణలు ఉంటే యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. 58 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు తమ పరిధిలోని ఇంటింటిని సందర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు యాప్‌లో చేయాల్సిన సవరణల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, చివ్వెంల తహసీల్దార్లు శ్యాంసుందర్‌రావు, క్రిష్ణయ్య, ఎలక్షన్‌ ట్రైనింగ్‌ అధికారి రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌(ఎస్‌) : ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్‌ఓల పాత్ర కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బీఎల్‌ఓలదేనని ఆర్డీఓ వేణుమాధవ్‌ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఎల్‌ఓల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ వినోద్‌ కుమార్‌, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్‌ : మండల పరిధిలోని గ్రామాల్లో బీఎల్‌ఓలు ఇంటింటికీ తిరుగుతూ నూతన ఓటర్లను నమోదు చేయాలని ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ శ్రావణ్‌ అన్నారు. శనివారం తహసీల్దార్‌ కార్యాలయంలో ఓటరు జాబితా నమోదుపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర మార్పులు చేసుకునే అవకాశం ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఓటరుకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌ డీటీఎఫ్‌ సభ్యత్వ నమోదు

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ముకుందాపురం, గోరెంట్ల, కుక్కడం, రెడ్డిగూడెం, పోలుమల్ల, చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్‌ డీటీఎఫ్‌ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు ఎన్‌.సోమయ్య, మండల అధ్యక్షుడు ఉప్పునూతల శేఖర్‌, రమావత్‌ రమేష్‌, గంగరాజు, శ్రీనివాసులు, దారా భిక్షం, పి.అభినవ్‌ పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా పట్టింపు కరువు!

- నెమ్మికల్‌లోని దండుమైసమ్మ ఆలయం వద్ద చౌటచెరువు వాగుపై అక్రమ నిర్మాణాలు
- నిబంధనలు పాటించకపోవడంతో నిత్యం ప్రమాదాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

ఆత్మకూర్‌ (ఎస్‌) : మండల పరిధిలోని నెమ్మికల్‌ దండుమైసమ్మ ఆలయం సమీపంలో వ్యాపారుల దుకాణ, నివాస సముదాయాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఒక వైపు ప్రభుత్వ భూమి, మరోవైపు చెరువు అలుగు వాగుపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలతో నిత్యం భక్తులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. దండుమైసమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుండడంతో గతంలో ప్రభుత్వం ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించింది. కానీ నేటికీ అమలుకు నోచుకోలేదు. ఇన్నాళ్లు భక్తులు ఇబ్బందులు పడగా.. ప్రస్తుతం అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్న యజమానులు కూడా తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇటీవల ప్రహరీ కూలి ఓ బాలుడు మృతిచెందాడు. మరో బాలుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు.

సుదూర ప్రాంతాల నుంచి..!

మండల పరిధిలోని నెమ్మికల్‌ దండుమైసమ్మ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. సూర్యాపేట జిల్లాతోపాటు నల్లగొండ, వరంగల్‌, మహబూబాబాద్‌, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. అయితే ఆలయానికి సమీపంలోని చౌట చెరువు అలుగు వాగుపై గ్రామస్తులు పలువురు అక్రమ నిర్మాణాలు చేపట్టి దేవాలయానికి వచ్చే భక్తులకు కొబ్బరికాయలు, పూలు, పండ్లు కోడిపుంజులు తదితర వాటిని విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే అక్రమ నిర్మాణాల వల్ల వాగు కుచించుకుపోయి వరదలు వచ్చిన సమయంలో చుట్టుపక్కల పొలాలు, ఇళ్లలోకి నీరు చేరుతోంది. కాగా ఇటీవల దండుమైసమ్మ దేవాలయం పునఃనిర్మాణం సందర్భంగా వాగుపై ఉన్న నిర్మాణాలను తొలగించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు తీర్మానాలు చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదు.

ప్రజలకు ఇబ్బందులు..

దండుమైసమ్మ ఆలయం సమీపంలో అక్రమ నిర్మాణాలతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. రోడ్డుపైనే పూలు, పండ్లు, కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయాలు చేపడుతుండడంతో ట్రాఫిక్‌ సమస్య ఏర్పడుతోందని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. గతంలో రోడ్డు వెడల్పు, గుడి పునర్నిర్మాణ పనులు చేపట్టిన సందర్భంలో ఆలయ సమీపంలోని అక్రమ నిర్మాణాల తొలగింపులో అధికారులు నిర్లక్ష్యం వహించారనే అభియోగం ఉంది. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. వాగుపై అక్రమంగా స్లాబ్‌ నిర్మాణాలు చేపడుతుండడంతో ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.



దండుమైసమ్మ ఆలయం వద్ద రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాలు



వాగుపై నిర్మాణం కుంగడంతో ఇటీవల కూలిన ప్రహరీ

అక్రమ నిర్మాణాలు తొలగించాలి



నెమ్మికల్‌ దండుమైసమ్మ ఆలయం వద్ద అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. గతంలో ఆలయ విస్తరణ సమయంలో చేసిన ప్రతిపాదనలను అమలు చేయాలి.

– గంపల కరుణాకర్‌, నెమ్మికల్‌

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



తుమ్మల పెన్‌పహాడ్‌లో పత్తి చేనును పరిశీలిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

ఆత్మకూర్‌(ఎస్‌) : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దంతాల దివ్య మాట్లాడారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటలను, గ్రామీణ వ్యవసాయ స్థితిగతులను పరిశీలించడంతో వ్యవసాయ రంగ అంశాలపై సంపూర్ణ అవగాహన పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో అనుభవం సాధించినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పత్తి పంటలను ఆశించే రసం పీల్చే పురుగుల నివారణ, గులాబీ రంగు పురుగు నిర్ధారణ, లింగాకర్షక బుట్టల వినియోగం తదితర అంశాలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్‌ ఆకుల నరేష్‌, రైతులు వెంకన్న, ఎస్‌కే మౌలానా, పిచ్చయ్య, దేవేందర్‌, ఎస్‌.వెంకన్న, మల్లయ్య, వెంకటయ్య, లింగయ్య, భిక్షం, వ్యవసాయ విద్యార్థులు వివేక్‌, వీర రాఘవ, ఉమేష్‌, భాను తేజ, రాజారావు, తేజ, దీపక్‌ పాల్గొన్నారు.

పట్టుబడిన మద్యం ధ్వంసం

ఆత్మకూర్‌ (ఎస్‌) : ఎన్నిక సమయంలో పట్టుబడిన మద్యం బాటిళ్లను మండల పోలీసులు శనివారం ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ లక్ష్మణ్‌ నాయక్‌, ఎక్సైజ్‌ టాస్క్‌ ఫోర్స్‌ సీఐ మల్లయ్య, ఎస్‌ఐ వై.సైదులు, ఏఎస్‌ఐ దస్తగిరి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల పోలీస్‌ స్టేషన్‌లో..

మద్దిరాల : ఎన్నికల కోడ్‌ సమయంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ లక్ష్మనాయక్‌ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ వీరన్న, ఎక్సైజ్‌ టాస్క్‌ఫోర్స్‌ సీఐ ఎస్‌.మల్లయ్య, పోలీస్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్‌ పోలీస్‌ స్టేషన్‌లో..

నూతనకల్‌ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎక్సైజ్‌ పోలీసులు కేసు నమోదు చేసి సీజ్‌ చేసిన మద్యాన్ని సూర్యాపేట ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ హరికృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో శనివారం పోలీసులు ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మహేంద్రనాథ్‌, ఎక్సైజ్‌ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌ గాన స్మరణ సభ పోస్టర్‌ ఆవిష్కరణ



సూర్యాపేట : పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించనున్న గద్దర్‌ గాన స్మరణ సభను విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు కోరారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ యువజన సంఘం జిల్లా కార్యాలయంలో గాయకుడు ఏపూరి సోమన్నతో కలిసి ససభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రహమత్‌ పాష, అధికార ప్రతినిధి సంతోష్‌ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విప్లవ కుమార్‌, ఉపేందర్‌, సునీల్‌, సురేష్‌, సందీప్‌, వెంకటేష్‌, నగేష్‌ తదితరులు పాల్గొన్నారు.

28న గద్దర్‌ గాన స్మరణ సభ..

సూర్యాపేటటౌన్‌ : జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరిగే గద్దర్‌ గాన స్మరణ సభకు విద్యార్థులు, ఉద్యమకారులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ స్టూడెంట్‌ పరిషత్‌(టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్‌కుమార్‌ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్‌చారి, వర్రె అంజనేయులు, త్రిష, అర్చన, స్నేహ, అఖిల, మల్లీశ్వరి, గాయత్రి, గోపి, మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్‌ : గద్దరన్న సంస్మరణార్థం ఈ నెల 28న సూర్యాపేటలో నిర్వహించే సభకు కవులు, కళాకారులతోపాటు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కళాకారుడు ఇరుగు శ్రీను కోరారు. శనివారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాకారులు నాగార్జునకుమార్‌, వంశీ, రమేష్‌, శ్రీనివాస్‌, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంటింటికీ ఫీవర్‌ సర్వే

అర్వపల్లి : కొమ్మాల గ్రామంలో పల్లె దవాఖానా, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం వైద్యసిబ్బంది ఫీవర్‌ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, హెల్త్‌ అసిస్టెంట్‌లు అనంతుల సరస్వతి, శ్రీనివాస్‌, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌(ఎస్‌) : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో వైద్య సిబ్బంది శనివారం ఇంటింటికీ తిరిగి ఫీవర్‌ సర్వే నిర్వహించారు.

మత్తు పదార్థాలపై అవగాహన

తిరుమలగిరి : విద్యార్థులు డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలు కావొద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతారం మోడల్‌ స్కూల్‌లో పోలీస్‌ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌, గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్‌, ప్రిన్సిపాల్‌ బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్‌ బ్యాగుల పంపిణీ

అర్వపల్లి : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదువుల్లో రాణించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్‌) జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి కోరారు. కొమ్మాల ప్రాథమిక పాఠశాలలో శనివారం యూత్‌ ఫర్‌ సేవ(వైఎఫ్‌ఎస్‌) ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్‌, ఎంపీపీఎస్‌ హెచ్‌ఎంలు శేఖర్‌, మల్లయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల్లో ముందస్తుగా శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణల్లో అందరినీ అలరించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్‌



సూర్యాపేట టౌన్‌ : జయ స్కూల్‌లో వేషధారణల్లో ఉన్న విద్యార్థులు



నూతనకల్‌లోని నాగార్జున ఉన్నత పాఠశాలలో..



సూర్యాపేటటౌన్‌ : ఎస్‌ఎల్‌ఎస్‌ స్కూల్‌లో..



అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో..



తుంగతుర్తి : వెంపటి ప్రాథమిక పాఠశాలలో..



చివ్వెంల : శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలలో..



తిరుమలగిరిలోని కృష్ణవేణి పాఠశాలలో..



పెన్‌పహాడ్‌లోని ఉన్నత పాఠశాలలో..